క్లుప్తంగా

ఆశీస్సులు



నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తదితరులు

రేణిగుంట: మండలంలోని ఆర్.మల్లవరం సర్పంచ్ ఆవుల మునివెంకట్రామిరెడ్డి(బాబ్జి) కుమారుడు డాక్టర్ శశిధర్‌రెడ్డి నిశ్చితార్థ వేడుక బుధవారం ఏలూరులో జరిగింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి హాజరై కాబోయే దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సిద్దాగుంట సుధాకర్‌రెడ్డి, ఎంఆర్‌సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ఎంపీడీఓగా సురేష్‌బాబు



తొట్టంబేడు (శ్రీకాళహస్తి): తొట్టంబేడు ఎంపీడీఓగా సురేష్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చౌడేపల్లె మండల పరిషత్ కార్యాలయంలో ఏఓగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఆయన ఇక్కడికి బదిలీ అయ్యారు. ఆయన మాట్లాడుతూ, మండలంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. కార్యాలయ సిబ్బంది ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎంపీడీఓగా చంద్రశేఖర్



సత్యవేడు: సత్యవేడు ఎంపీడీఓగా ఎస్. చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన సత్యసాయి జిల్లా కదిరి మండలం ఈఓపీఆర్డీగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఉన్న రమణకుమార్ నూతన ఎంపీడీఓకు బాధ్యతలు అప్పగించారు. ఎంపీడీఓను సిబ్బంది మర్యాదపూర్వకంగా సన్మానించారు.

ఏపీఓగా కృష్ణయ్య



సత్యవేడు: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయం ఏపీఓగా కృష్ణయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన శ్రీకాళహస్తి మండలం నుంచి సత్యవేడుకు బదిలీపై వచ్చారు. మండలంలో ఉపాధి కూలీల సంఖ్య పెంచడానికి కృషి చేస్తానన్నారు.

ఎస్‌ఐగా వెంకటేశ్వర్లు



వెంకటేశ్వర్లు

పిచ్చాటూరు: పిచ్చాటూరు ఎస్‌ఐగా సి.వెంకటేశ్వర్లు బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు.

నాడు–నేడు పనులపై సమీక్ష



మాట్లాడుతున్న ఎంఈఓ రవీంద్రనాథ్

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని నాడు–నేడు రెండవ విడత పనులను వేగవంతం చేసి, త్వరతగతిన పూర్తి చేయాలని ఎంఈఓ రవీంద్రనాథ్ ఆదేశించారు.బుధవారం స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో సీఆర్‌పీలు, ప్రధానోపాధ్యాయులతో ఆయన నాడు–నేడు పనులపై సమీక్షించారు. నాడు–నేడు మొదటి విడతలో 27 పాఠశాలల్లో రూ.5కోట్లతో పనులను పూర్తి చేశామన్నారు. ఈ పనులతో స్కూళ్ల రూపురేఖలు మారి, కార్పొరేట్ స్కూళ్ల కంటే మిన్నగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం రెండవ విడత విడతలో రూ.6కోట్లతో 22 స్కూళ్లలో పనులను పూర్తి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలన్నారు.

అన్నదానం



పిచ్చాటూరు: నాగలాపురం శ్రీ వేదవల్లీ సమేత వేదనారాయణుని సన్నిధిలో దాతలు రమేష్, సుధాకర్ పేదలకు అన్నదానం చేశారు. బుధవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయ అధికారుల అనుమతితో ఈ వితరణ చేశారు. కార్యక్రమంలో షరాబ్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలిలో కుంభాభిషేక పూజలు

శ్రీకాళహస్తి: మండలంలో పోలి గ్రామంలో నూతనంగా నిర్మించిన వినాయక ఆలయంలో మూడు రోజులుగా కుంభాభిషేక పూజలు చేస్తున్నారు. బుధవారం బియ్యపు పవిత్రారెడ్డి ఈ పూజల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్‌నాయుడు, అశోక్‌రెడ్డి, పోలి గుణ, సునీల్, సుధాకర్, చిన్న, జనార్దన్, ఈశ్వరయ్యనాయుడు, రామనాథం నాయుడు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పరిశీలన

ఏర్పేడు: ఏర్పేడులో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పంచాయతీ రాజ్ డీఈ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య బుధవారం పరిశీలించారు. రూ.57 లక్షలతో 9 షాపింగ్ కాంప్లెక్స్ గదులను నిర్మిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ రవితేజ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శివచంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవితకు భరోసా





హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు, నాగలాపురంలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- పిచ్చాటూరు, నాగలాపురంలో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

పిచ్చాటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పునరుద్ఘాటించారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు మండలంలోని కీళపూడి ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో, 10.30 గంటలకు నాగలాపురం వర్తక సంఘం కల్యాణ మండపంలో 4వ విడత జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థులకు ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. పిచ్చాటూరు మండలంలో 2,316 మంది విద్యార్థులకు, నాగలాపురం మండలంలో 3,322 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, 3 జతల యూనిఫాం, జత షూస్, రెండు జతల సాక్స్, బెల్టు, స్కూల్ బ్యాగు, డిక్షనరీలను బడి తెరచిన రోజే పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం పాఠశాలలను, విద్యావ్యవస్థను నీరుగార్చి, ప్రైవేటు యాజమాన్యాలకు తాకట్టు పెట్టిందని విమర్శించారు. దీనిపై దృష్టి సారించిన జగనన్న అధికారంలోకి రాగానే విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి, విద్యార్థుల భవితకు బలమైన పునాదులు వేస్తున్నారన్నారు. మనబడి నాడు–నేడు, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక..మొదలైన వాటిని ఆయన ఉదహరించారు. కార్యక్రమంలో పిచ్చాటూరు తహసీల్దారు మధుసూదన్ రావు, ఎంపీడీఓ శ్రీనివాసులు వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి గజేంద్ర, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, సర్పంచ్ అన్నాదురై, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, శోభన్, హెచ్‌ఎం గురవయ్య, సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, నాయకులు చలపతి రాజు, మోహన్, ఆర్ముగం రెడ్డి, చెంగల్రాయ రెడ్డి సుబ్రమణ్యం, శేఖర్, అబ్రహాం, నాగలాపురం మండల కన్వీనర్ అపరంజిరాజు, తహసీల్దారు ఎంఈఓ బాబయ్య, రైతు సంఘం అధ్యక్షులు చిన్నదొరై, నాయకులు మహేష్ రెడ్డి, శ్యామ్, డానియేల్, ఉదయ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తొట్టంబేడు : పూడి హైస్కూల్‌లో..

తొట్టంబేడు మండలంలో..

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): మండలంలోని పూడి జెడ్పీ హైస్కూలులో బుధవారం విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పూడి వైఎస్సార్ సీపీ నాయకుడు చెరకు నరసింహులు నాయుడు, తొట్టంబేడు హైస్కూలు, జగనన్న కాలనీలోని పాఠశాలలో సర్పంచ్ సుబ్బయ్య జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తొట్టంబేడు : జగనన్న కాలనీలో..



రేణిగుంట : ఎస్‌ఎన్ పురం పాఠశాలలో..

తూకివాకంలో..

రేణిగుంట: మండలంలోని తూకివాకం పంచాయతీ ఎస్‌ఎన్ పురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ఎంపీటీసీ ఆనందరావు చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన జన్మదినం సందర్భంగా విద్యార్థులకు క్రీడా సామగ్రిని వితరణగా అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుదాం



దుకాణదారులతో మాట్లాడుతున్న తిరుపతి జిల్లా లేబర్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి

శ్రీకాళహస్తి: బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తిరుపతి జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో ఆర్టీసీ బస్టాండు నుంచి కొత్తపేటలోని వెంకటరమణ పెట్రోల్ బంకు వరకు పలు దుకాణాల్లో తనిఖీలు చేశారు. బాలలతో పనులు చేయిస్తున్నారా? అని పరిశీలించారు. బాలలతో పనులు చేయిస్తే శిక్షార్హులవుతారని దుకాణ యజమానులకు హెచ్చరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రంగనాథం, శ్రీమన్నారాయణ, లాలప్ప, రాజయ్య, న్యాయవాది మునిశేఖర్, పారా లీగల్ వలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ పశు బీమాపై అవగాహన



పశు బీమాపై అవగాహన కల్పిస్తున్న శ్రీకాంత్‌బాబు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): పశుపోషణపై ఆధారపడిన వారికి ఆపత్కాలంలో వైఎస్సార్ పశు బీమా పథకం ఎంతో ఉపయోగపడుతుందని శ్రీకాళహస్తి ప్రాంతీయ పశువుల ఆసుపత్రి సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్వీ. శ్రీకాంత్ బాబు అన్నారు. బుధవారం బీమా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానంపై పశు సంవర్ధక సహాయకులకు కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈ పథకానికి సంబంధించి ఇతర సమాచారం, పరిష్కారాలకు 1962 టోల్ ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలని కోరారు. తొట్టంబేడు పశువైద్యాధికారి డాక్టర్ శరత్ చంద్రారెడ్డి, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పవిత్రారెడ్డి, ఎంపీపీ, పార్టీ నాయకులు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): తొట్టంబేడు మండలం పొయ్యి గ్రామంలో బుధవారం మినరల్ వాటర్ ప్లాంట్‌ను మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి ప్రారంభించారు. ఇటీవల గ్రామస్తుల వినతిపై ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి స్పందించారు. మండలంలోని కజేరియా టైల్స్ కంపెనీ సహకారంతో రూ.6లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన కంపెనీ యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇదలా ఉంచితే, ప్రస్తుతం ప్రతిపక్ష నాయకులు గ్రామాలలో లేని సమస్యలను సృష్టించి ప్రజలను మభ్యపెడుతున్నారని, అలాంటి వారికి గ్రామస్తులే తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పవిత్రారెడ్డి కోరారు. అనంతరం ఆమెను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో తొట్టంబేడు ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవ నాయుడు, సర్పంచ్ సక్కుబాయమ్మ, మణి, చంద్రయ్య నాయుడు, రమణయ్య నాయుడు, కజేరియా హెచ్‌ఆర్ సుధాకర్, లక్కమనేని మధుబాబు, గంగాధరం, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి వితరణ



ఏర్పేడు: మండలంలోని కోబాక అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం 19మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు చెంగల్‌రాయులు పలకలు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బలపాలు అందజేశారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శాంతకుమారి, అంగన్‌వాడీ కార్యకర్త శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిని పరుగులు తీయిద్దాం



అధికారులతో సమీక్షిస్తున్న సుమన్, దివాకర్‌రెడ్డి

నారాయణవనం: సమష్టి కృషితో మండలంలో అభివృద్ధిని పరుగులు తీయిద్దామని జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్ అన్నారు. అభివృద్ధి పనులపై బుధవారం మధ్యాహ్నం ఎంపీపీ దివాకర్‌రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బందితో శాఖల వారీగా చర్చించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు జగనన్న కాలనీల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి, లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించాలని సూచించారు. పట్టాలు పొంది, ఇంటి నిర్మాణం ప్రారంభించని వారిని గుర్తించి, పనులను ప్రారంభించాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయించాలని ఆయన అధికారులను కోరారు. ప్రయారిటీ బిల్డింగ్స్, నాడు నేడు పనులపై సమీక్షించారు. ఎంపీడీఓ గుణశేఖర్, హౌసింగ్ ఏఈ కుమార్, ఏపీఎం మమత, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు

ఏర్పేడు: ఓ మహిళపై దాడి చేసిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి బుధవారం రాత్రి తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు..మండలంలోని మర్రిమంద గ్రామానికి చెందిన శ్రీలతను ఇంటి స్థలం తగాదా విషయమై గత ఆదివారం గ్రామస్తులు అత్తూరు గిరిప్రసాద్‌రెడ్డి, చిట్టెమ్మ, లీలామోహన్ అసభ్య పదజాలంతో దుర్భాషలాడి దాడి చేశారు. విచారణ అనంతరం ముగ్గురిపై కేసు నమోదు చేశారు.

‘ఆణిముత్యాల’కు సన్మానం



నాగలాపురంలో విద్యార్థులకు ప్రశంసా పత్రం, నగదు ఇస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం



బుచ్చినాయుడుకండ్రిగ : సన్మాన గ్రహీతలతో ఉపాధ్యాయులు

పిచ్చాటూరు : నాగలాపురం మండలంలో 10వ తరగతిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పథకం కింద నగదు, ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం అందజేశారు. విద్యార్థులు పథకాలను సద్వినియోగం చేసుకుని జగనన్న ఆశయాల సాధనకు కృషి చేసి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

బుచ్చినాయుడుకండ్రిగ: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ చాటిన మండలంలోని నెలవాయి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జయకృష్ణ, మదన్‌మోహన్, గురవమ్మలకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి, పూలమాల వేసి, పతకం, ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, సర్పంచ్ సుధాకర్‌నాయుడు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ధనంజయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాపానాయుడుపేటలో..

ఏర్పేడు: ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరంలో ప్రతిభ కనబరచిన మండలంలోని పాపానాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని రెడ్డెప్పగారి కావ్యను బుధవారం సన్మానించారు. ఈ ఏడాది ఇంటర్ బైపీసీలో 1000 మార్కులకు గాను 970 మార్కులు సాధించింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, అధ్యాపకులు విద్యార్థిని, తల్లిదండ్రులను పూలమాలలు, శాలువలతో సన్మానించి అభినందించారు. ఉన్నత చదువుల కోసం రూ.14 వేలను ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘జగనన్న ఆణిముత్యాలు’ విజయవంతం చేద్దాం

సత్యవేడు: జగనన్న ఆణిముత్యాలు అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ కే. రవి ప్రధానోపాధ్యాయులను కోరారు. బుధవారం ఎంఆర్‌సీ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. సత్యవేడు బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఉదయం 9.30 గంటలకు విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఎంపీపీ వి.ప్రతిమ, జెడ్పీటీసీ పి.విజయలక్ష్మి తదితరులు హాజరవుతారన్నారు.



ఏర్పేడు : కావ్యకు నగదు ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి

నేడు తొట్టంబేడులో..

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): కొత్తపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ భువనేశ్వరి తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులను శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా సన్మానించనున్నట్లు చెప్పారు.

బడిలో పిల్లలను చేర్చాలని ర్యాలీ



ఏర్పేడు : ర్యాలీ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఏర్పేడు: బడిఈడు పిల్లలను బడిలో చేర్చాలని ప్రధానోపాధ్యాయుడు నిర్మల్‌కుమార్ కోరారు. బుధవారం మండలంలోని బండారుపల్లె జెడ్పీ హైస్కూలు టీచర్లు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థల కంటే మిన్నగా ప్రభుత్వం తీర్చిదిద్దిందని, మెరుగైన వసతులు, నాణ్యతా ప్రమాణాలతో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. స్వచ్ఛంద సంస్థలు బడిఈడు పిల్లలను గుర్తించి స్కూళ్లలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుణశేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యం, ద్వారకనాథరెడ్డి, రాధాకుమారి, సీఆర్పీ వెంకటముని తదితరులు పాల్గొన్నారు.



రేణిగుంట : పిల్లలను బడిలో చేర్చాలని నిర్వహిస్తున్న అవగాహన ర్యాలీ

అంగన్‌వాడీ స్కూళ్లలో ‘జన భాగీ దారీ’

రేణిగుంట: బాల్య దశలో కలిగించే ప్రేరణలే వ్యక్తిత్వ వికాసానికి పునాదులు వేస్తాయని, ఈ దిశగా అంగన్‌వాడీ స్కూళ్లలో ఆటపాటలతో కూడిన విద్య జన భాగీ దారీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రేణిగుంట సీడీపీఓ ఏ.క్రిష్ణమంజరి కోరారు. మండలంలోని ఆర్.మల్లవరం హైస్కూల్ ఆవరణలో బుధవారం విద్యార్థినులతో కలసి తల్లిదండ్రులకు జనభాగీదారి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలు, తల్లిదండ్రులతో రూపొందించిన ప్రయోగాలను ప్రదర్శించడంతోపాటు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో అమలవుతున్న కార్యక్రమాలను గురించి వారికి వివరించాలని ఆమె సూచించారు. అలాగే బడిఈడు పిల్లలంతా బడిలో ఉండేలా అవగాహన ర్యాలీలను నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ హేమావతి, అంగన్‌వాడీ టీచర్లు విమల, వసంతకుమారి, గీత, నాగరత్న, రేఖ తదితరులు పాల్గొన్నారు.



నారాయణవనం : పాలమంగళం నార్త్‌లో..

నారాయణవనంలో..

నారాయణవనం: అంగన్‌వాడీ స్కూళ్ల చిన్నారుల భవితకు బాటలు వేసే దిశగా జన భాగీ దారీ కార్యక్రమాన్ని విజయవంతమ చేయాలని కోరుతూ మండలంలోని పాలమంగళం నార్త్‌లో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ సాయిరవి మాట్లాడారు. చిన్నతనంలోనే పిల్లల మనోవికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు దోహదం చేస్తున్నాయని, నిర్దేశిత వయసు చిన్నారులను ఇక్కడ చేర్పించి, వారికి ఆహ్లాదకర వాతావరణంలో ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయాలన్నారు. అలాగే బాలింతలు, గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

భక్తిప్రపత్తులతో మండలాభిషేక పూజలు



సిద్ధిరాజుకండ్రిగలో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

పిచ్చాటూరు: మండలంలోని సిద్ధిరాజుకండ్రిగలోని శ్రీ పార్వతీ సమేత సోమనాథేశ్వరాలయంలో మండలాభిషేక పూజలు బుధవారం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఉదయం ఆలయంలోని పార్వతీసమేత సోమనాథేశ్వరుడు, శ్రీ లక్ష్మీగణపతి, హనుమంతుడు, లక్ష్మణ సమేత సీతారాములు. శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి మూల విరాట్‌లకు అర్చకులు ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం సీతారాముల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో చిన్నారుల భరత నాట్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త జ్యోతిరాజు పర్యవేక్షించారు.

కొండమిట్ట గంగమ్మకు ముక్కంటి సారె



గంగమ్మకు పూజా కార్యక్రమంలో అంజూరు తారక శ్రీనివాసులు, వార్డు ప్రజలు

శ్రీకాళహస్తి: పట్టణంలో 22వ వార్డు కొండమిట్టలోని గంగమ్మ ఆలయానికి శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు బుధవారం ముక్కంటి సారె సమర్పించారు. అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఆయన మాట్లాడుతూ, గంగమ్మ జాతరలకు ముక్కంటి ఆలయం తరఫున సారె సమర్పించడం ఆనవాయితీ అన్నారు. గంగమ్మ ఆలయాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జనమాల గురవయ్య, ప్రముఖులు పసల కుమారస్వామి, బాలిశెట్టి నరసింహులు, బాలగౌడ్, యోగ యాదవ్, సురేష్, గోపి, రాణి, చెంగమ్మ, అనసూయ, నాగమణి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గాయాలు

పిచ్చాటూరు: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలైన సంఘటన నాగలాపురం మండలం క్రిష్ణాపురం మలుపు వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం.. విజయపురం మండలం పన్నూరుకు చెందిన అరుణ్(17), పిచ్చాటూరు మండలం గొల్లకండ్రిగకు చెందిన లోకేష్((17) పిచ్చాటూరులో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. వీరిద్దరు బుధవారం కళాశాలకు వచ్చిన తరువాత నాగలాపురంలో మిత్రులను కలిసేందుకు వెళ్లారు. అక్కడ పనులు ముగించుకుని తిరిగి కళాశాలకు వెళ్తుండగా మార్గమధ్యంలో క్రిష్ణాపురం వద్ద ద్విచక్రవాహనాన్ని అదుపు చేయలేక కిందపడ్డారు. ఈ ప్రమాదంలో లోకేష్ తలకు, అరుణ్ వీపునకు గాయాలయ్యాయి. వారికి నాగలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నగరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఏపీఈఏపీసెట్‌లో విక్రమ్ విద్యార్థి ప్రతిభ



చంద్రప్రకాష్

శ్రీకాళహస్తి: బుధవారం విడుదల చేసిన ఏపీఈఏపీ సెట్ ఫలితాల్లో శ్రీకాళహస్తి పట్టణం విక్రమ్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి కె.చంద్రప్రకాష్ ప్రతిభ చూపాడు. ఇంజినీరింగ్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 4203 ర్యాంకు సాధించారు. విద్యార్థిని కళాశాల డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, కరస్పాండెంట్ మునిలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.

రక్తదానంపై అవగాహన



శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో..

శ్రీకాళహస్తి: ప్రపంచ రక్తదాత దినోత్సవం పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జువాలజీ, ఎన్‌ఎస్‌ఎస్ విభాగాలు సంయుక్తంగా రక్తదానంపై అవగాహన సదస్సు నిర్వహించాయి.కళాశాల ప్రిన్సిపల్ రక్తదానం ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు రక్తదానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు జమీల, నరసింహరావు, రేవతి తదితరులు పాల్గొన్నారు. అలాగే, శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో కూడా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎక్కువ సార్లు రక్తదానం చేసిన లోకనాథం, మురళి, రాజశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, బ్లడ్ స్టోరేజీ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదలవాడ క్రిష్ణతేజ ఫార్మసీ కాలేజీలో..

రేణిగుంట: ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని రేణిగుంట–తిరుపతి మార్గంలోని చదలవాడ క్రిష్ణతేజ ఫార్మసీ కళాశాలలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, సిబ్బంది పెద్దసంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఎస్‌వీఎస్‌ఎస్ బ్లడ్‌బ్యాంక్ అధినేత భాస్కర్‌నాయుడు పర్యవేక్షణలో రక్తం యూనిట్లను సేకరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, క్రిస్టర్ డయాగ్నోస్టిక్స్ ల్యాబ్ ప్రతినిధులు ఆర్‌ఎల్ నాయుడు, హరికుమార్‌రెడ్డి, కో–ఆర్డినేటర్ నందకుమార్, ఎన్‌ఎస్‌ఎస్ కో–ఆర్డినేటర్ ఉమాశంకర్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం



బాధితులకు ఆర్థిక సాయం చేస్తున్న పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: మండలంలోని వెలంపల్లె ఎస్టీకాలనీలో నాగయ్య, సుబ్బమ్మ దంపతుల పూరిగుడిసె షార్ట్ సర్క్యూట్ మూలాన అగ్నికి ఆహుతి అయింది. గుడిసె మీదుగా వెళ్తున్న కరెంటు తీగలు గాలికి తగులుకుని నిప్పురవ్వలు రేగి పడడంతో ఈ ప్రమాదంతో చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న బియ్యపు పవిత్రారెడ్డి అక్కడికి చేరుకుని బాధితులను పరామర్శించారు. రూ.15వేలు, 150 కిలోల బియ్యం అందజేశారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడి గృహాన్ని మంజూరు చేయిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. సర్పంచ్ వనమ్మ, మాజీ ఎంపీటీసీ పార్వతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.